**Model questions (After Satavahana Rule Period)**

# STUDY MATERIAL FOR CIVIL SERVICES / TSPSC GROUP I /TSLPRS SUB-INSPECTOR /CONSTABLE

**Prepared by : Praturi Potayya Sarma**

## శాతవాహనుల అనంతర కాలం(క్రీ. శ.3 వ శతాబ్దం– క్రీ. శ.12వ శతాబ్దం)

1) శాతవాహనుల అనంతర కాలంలో , రాజ్యం లో అతి పెద్ద విభాగం పరిపాలనా పరం గా 'రాష్ట్రం ' గా ఉండేది . దీనికి ఎవరు ఆధిపత్యం వహించేవారు ?

ఎ)మహాసేనాధిపతి

2) శాతవాహనుల అనంతర కాలం లో రాష్ట్రాన్ని రెండు భాగాలు గా విభజించారు . అవి ఏవి ?

ఎ ) 'దేశ'    మరియు 'విషయ'

3)అతి చిన్న పరిపాలనా విభాగం ఏది ?

ఎ ) గ్రామం / పల్లెలు

4) గ్రామ పెద్ద ను ఏమనే వారు ?

ఎ ) 'మహా తల్వార'

5) న్యాయధికారిని ఏమనే వారు ?

ఎ ) 'మహా దండ నాయక'

6)చాళుక్యుల కాలం నుండి తెలంగాణ ప్రాంతం లో పరిపాలన పద్ధతులు అన్నీ ఏ వ్యవస్థని పోలి ఉండేవి ?

ఎ ) కన్నడ రాజ్య

7)తెలంగాణా ప్రాంతం లో  50 - 70 గ్రామాల సమూహం తో కూడిన 'రాష్ట్రాలు ' , వేటిగా విభజించ బడ్డాయి ?

ఎ ) 'విషయలు' మరియు 'భుక్తి ' లు గా

8)ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?

ఎ )'రాష్ట్ర పతి ' : సైన్యానికి పౌర సంబంధ మైన పరి పాలనకు ఆధిపత్యం వహిస్తూ , కొన్ని సందర్భాలలో 'సామంత రాజు ' లాగా భోగా లను అనుభవించే వాడు .

బి )'విషయ పతి ' : వ్యవహార విషయాలలో , రాష్ట్రపతి కి సరి సమానంగా ఉండేవాడు .

సి) 'భోగపతి : పన్ను వసూలు , రాబడి మొదలైన విషయాలకు అధిపతి గా ఉంటూ గ్రామాధికారి అయిన 'నల్గా వుండా / గావుండా ' ల సహకారం తో పరిపాలన సాగించే వారడు

డి ) పైవన్ని

జవాబు : డి

9) శాసనాల ద్వారా శాతవాహనుల అనంతర కాలం లో ఎవరెవరు ఉన్నారని తెలుస్తోంది ?

ఎ )'పెర్ గడ్డె'

బి )సేన బోవ / గ్రామ గణకుడు (Village Accountant )

సి ) సేనాధిపతి (Commander of Army ) ; 'ఎక్కటే ' (Worrior class ) లేదా సైనిక కుటుంబం

డి ) పై అందరూ

జవాబు : డి

10) ఇక్ష్వాకుల రాజధాని ఏది ?

ఎ) విజయపురి

11)ఇక్ష్వాకుల తర్వాత కాలం లో వర్తక వ్యాపారాలలో పేరు పొందిన దానాలు చేసిన వారు ఎవరు / కట్టడాలు కట్టించినది ఎవరు ?

ఎ ) 'నిగమ ' , 'శ్రేణి ' , 'వనిజ ' లేదా 'శెట్టి '

12) ఇక్ష్వాకుల కాలం నాటి నాణాలు ఎలాంటివి ?

ఎ ) చిన్నవి

13)విష్ణు కుండినులు ఎలాంటి నాణాలు ఇచ్చేవారు ?

ఎ ) రాగి పూత పూసిన ఇనుప నాణాల ను

14 )'మరట్లు ' , మత్తర్ ' , 'నివర్తన ' , 'ఖండుగ' , 'రాజమాన ' , 'రాచమానా' దేనికి సంబంధించినవి ?

ఎ ) భూముల చిన్న కొలత ప్రమాణాలు

15) శాసనాలలో వివిధ రకాల నేలల గురించి తెలిపారు . అవి ఏవి ?

ఎ )నీరు నేల / పానీయ క్షేత్రం ; పన్నస / చిత్తడి నేల

బి ) రాజ్య భూమి

సి ) పూదోంట / పూవిన తోంట

డి ) పైవన్నీ

జవాబు : డి

16 ) కృత్రిమ మైన జలాశయాలను 'కెరె' , 'సముద్రం ' , 'కుంటలు ' ,'తటాకము' అని పిలిచేవారు . ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?

ఎ ) మదివోజన కెరె ; మెదక్

బి ) భీమ సముద్రము : మహబూబ్ నగర్

సి ) బృహత్ తటాక : నల్గొండ

డి ) అచ్చెట్బే సముద్ర : చొప్ప దండి

ఈ ) పైవన్నీ

జవాబు : ఈ

17) 'ద్రమ్మాలు' , 'అరు వణాలు' ఏవి ?

ఎ ) నాణాలు

18)'అయ్య వోళి 500 ' , 'ఉభయ నానా దేశి', 'నకరము ' ఏమిటి ?

ఎ ) వ్యాపార సంస్థలు

19) మహా మండ లేశ్వర , మహా సామంతాధిపతి , మహా జన , గవుండ, పెర్ గడె , నల్ గవుండ , సేన బోవ , 'ఎక్కటె' , ఏమిటి ?

ఎ ) పరిపాలనా సంఘాలు

20) ఇక్ష్వాకు రాజుల వంశం లో ఎవరి వల్ల బౌద్ధ మతం మిక్కిలి పోషించ బడింది ?

ఎ ) రాణులు

21)నాగార్జున కొండ , నేల కొండ పల్లి , అనుపు , నంది కొండ (నల్గొండ ) లు బౌద్ధ మతం లో గల ఏ శాఖ లకు ముఖ్య ప్రాంతాలు అయినాయి ?

ఎ) 'తెరవాడ ' , మహాయాన '

22) వేములవాడ చాళుక్య రాజు అరికేసరి II కాలం లో ఏది నిర్మించబడింది ?

ఎ ) త్రిభువన తిలక బా (వా ) సడి అనే జైన ఆలయం

23 )శుభదమ్మ జినాలయం ను ఎవరు నిర్మించారు ?

ఎ ) బద్దెగ ( దీనిలో జైన కవి సోమ దేవుడు ప్రధాన గురువుగా నియమించ బడ్డాడు )

24 ) పటాస్ చెరువు , బోధన్ , ఉజ్జిలి , కొలను పాక , పెద కొడు మూరు , తొగర కుంట దేనికి సాక్షిగా నిలిచాయి ?

ఎ ) ప్రముఖ జైన ప్రాంతాలుగా

25 ) శాతవాహనుల అనంతర కాలం లో విజయ పురి లో ఏవి నిర్మించ బడ్డాయి ?

ఎ ) యాగ శాల , పుష్ప భద్ర (శివ ) , మహా సేన , అష్ట భుజ (విష్ణు ) , హారతి (శక్తి )

26) శాతవాహనుల అనంతర కాలం లో విజయ పురి కి దగ్గరలో గల మంచి కల్లు ప్రాంతం లో ఏవి నిర్మించబడ్డాయి ?

ఎ ) నాగేశ్వర స్వామి , హాలంప్రస్వామి , జీవ శివ స్వామి వార్ల దేవాలయాలు

27) శాతవాహనుల అనంతర కాలం లో ఏర్పడ్డ ప్రముఖ వైష్ణవ మత ప్రాంతాలు ఏవి ?

ఎ ) బూరుగు గడ్డ , మక్తల , లింగ గిరి

28) శ్రీ శైల క్షేత్ర మతానికి నాలుగు ప్రధాన ద్వారాలు ఏవి ?

ఎ ) త్రిపురాంతకం (తూర్పు ) , సిద్ధ వటము (దక్షిణ ) , ఉమా మహేశ్వరం (ఉత్తర ) , అలంపురం (పడమర )

29) ఇక్ష్వాకుల కాలం లో శ్రీ పర్వతం దేనిలో విశిష్ట స్థానాన్ని సంపాదించు కుంది ?

ఎ ) బౌద్ధ మత అధ్యయనానికి

30 ) ఉద్యోతన (8వ శతాబ్దం ) ప్రాకృత భాష లో దేన్ని రచించాడు ?

ఎ ) 'కువలయమాన' ( దీనిలో విజయ పురి గురించి ఉంది )

31) నాగార్జున కొండ లో నివసించి నాగార్జునుడు దేన్ని బోధించాడు ?

ఎ ) మాధ్యమిక తత్వ శాస్త్రాన్ని

32 ) విష్ణు కుండినుల కాలం లో వైదిక మత వ్యాప్తి వల్ల వేటి నిర్మాణం జరిగింది ?

ఎ ) ఘటికలు

33) ఏ శతాబ్ది చివరి భాగం లో తెలుగు భాష నెమ్మదిగా ప్రాచుర్యం లోనికి వచ్చినట్లు మనకి శాసనాల ద్వారా తెలుస్తోంది ?

ఎ ) క్రీ. శ . 9వ శతాబ్దపు చివరి భాగం లో

34 ) ఇక్ష్వాకులు నిర్మించిన స్థూపాలు , విహారాలు , చైతన్యాల నిర్మాణాలలో వేటిని బాగా అనుకరించారు ?

ఎ ) మధుర , అమరావతి , కుషాణుల శిల్ప శైలిని

35)ఎప్పటి నుండి విజయ పురి ప్రాంతాలలో చాలా వైదిక సాంప్రదాయ కట్టడాలు నిర్మించ బడ్డాయి ?

ఎ ) ఎహువల చాంత మూలుని పాలన లో 10 వ సంవత్సరం నుండి

36 ) ఏది ఆలయ నిర్మాణాలకు నాందిగా నిలిచింది ?

ఎ ) పుష్ప భద్రాలయం

37 ) క్రీ. శ. 7 వ శతాబ్దం నుండి బాదామి చాళుక్యులు ఆలయ నిర్మాణాలలో నూతన శైలిని ప్రవేశ పెట్టారు . దాని పేరు ఏమి ?

ఎ ) 'వేసర '

38 ) ఆలయ నిర్మాణాలలో ఉన్న 'వేసర ' దేని సమ్మిళితం ?

ఎ ) ఉత్తర భారతం లో గల 'నగర ' , దక్షిణ భారతం లో గల 'ద్రవిడ' శైలుల సమ్మిళితం

39 ) వేములవాడ చాళుక్యులు ఏ శైలిని ఆలయ నిర్మాణాలలో విరివిగా ఉపయోగించారు ?

ఎ) 'వేసర '

40 ) ఎక్కడి శివాలయాల నిర్మాణాలలో 'వేసర ' శైలిని చూడవచ్చును ?

ఎ ) వేముల వాడ , ధర్మపురి , రాయ్ కల్ (కరీంనగర్ జిల్లా ) , ఆలంపూర్ (మహబూబ్ నగర్ )

41 ) ఏ జైన దేవాలయ నిర్మాణాలలో 'వేసర ' శైలిని చూడవచ్చును ?

ఎ ) వేముల వాడ , శనిగరం , కోరుట్ల , కొలను పాక

42) బద్దెగేశ్వర (భీమేశ్వర ) , నాగేశ్వర , కేదారేశ్వర , రాజ రాజేశ్వరాలయాల నిర్మాణాలలో గల శైలిని ఏమంటున్నారు ?

ఎ) చాళుక్యుల శైలి